ఉష్ణ మండల వ్యాధులు- కొన్ని సామాన్య వ్యాధులు

1. సంతులిత ఆహారం, పరిశుభ్ర వాతావరణం _____ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.
2. శరీరంలోని క్రియా విధానాలలోని తేడాల వల్ల _____ వస్తుంది.
3. రోగ జనక జీవులు శరీరంలో ప్రవేశించడాన్ని _____ అంటారు.
4. రోగ జనక జీవులు, అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ _____ జీవులలో అస్వస్థత కలిగించవు.
5. ప్లేగు కలిగించే బాక్టీరియాలకు _____ వాహకాలు.
6. ఎల్లో జ్వరం కలిగించే వాటికి _____ వాహకాలు.
7. హెపటైటిస్ కలిగించే వైరస్ _____ వాహకాలు.
8. మలేరియా కలిగించే ప్రోటోజోవన్‌లకు _____ వాహకాలు.
9. వ్యాధికారక జీవులు విభజన చెంది, సంఖ్య అభివృద్ధి చేసుకునే కాలాన్ని _____ అంటారు.
10. _____కలుగచేసే బాక్టీరియాలు నేల నుంచి గాయం ద్వారా ప్రవేశిస్తాయి.
11. క్షయ, గవద బిళ్లలు, కోరింత దగ్గు వ్యాధులలో సంక్రమణ _____ ద్వారా జరిగే పద్ధతి.
12. ఎయిడ్స్ వ్యాధి _____ వల్ల వ్యాప్తి చెందుతుంది.
13. అతినిద్ర జాడ్యంలో పొదిగే కాలం _____.
14. జలుబు, ఆటలమ్మ వ్యాధులు _____ సంక్రమణ ద్వారా వ్యాప్తి చెందుతాయి.
15. ప్లేగు, మలేరియా వ్యాధులు, మరో ప్రాణి ద్వారా వ్యాప్తి చెందుతాయి. ఆ ప్రాణిని _____ అంటారు.
16. శరీరంలోకి పరాన్న జీవి ప్రవేశించి.. అస్వస్థత కనిపించే వరకు ఉండే వ్యవధిని _____ అంటారు.
17. _____ కాలంలో, పరాన్న జీవులు విషపదార్థాలు విడుదల చేసి, అతిథేయిలోని సక్రమ శరీర విధులకు అడ్డుతగులుతాయి.
18. రక్షణ వ్యవస్థ, ఒక వ్యాధి_____, _____ కు ప్రముఖ పాత్ర వహిస్తుంది.
19. బ్రిటన్‌లో రోగకారక క్రిములతో కలుషితమైన మేత వల్ల పశువుల్లో ప్రబలిన వ్యాధి _____.
20. హెపటైటిస్ వైరస్ కణాలను నాశనం చేయడం వల్ల _____ వ్యాధి కలుగుతుంది.
21. కాలేయాన్ని నాశనం చేసే విషపదార్థాలు _____
22. గవదబిళ్లల వ్యాధి కలిగించే వైరస్ _____
23. గవద బిళ్లల వ్యాధిలో _____ గ్రంధులు వ్యాధికి లోనవుతాయి.
24. పారామిక్సోవైరస్ _____ వ్యాధిని కలిగిస్తుంది.
25. తట్టు లేదా అమ్మవారును_____అని కూడా అంటారు.
26. తట్టు లేదా అమ్మవారు వ్యాధిని మొదటిసారిగా వర్ణించిన అరేబియన్ వైద్యుడు _____.
27. మెదడు వాపు వ్యాధి _____ వల్ల కలుగుతుంది.

28. మెదడువాపు వ్యాధి వాహకాలు _____.
29. మెదడు వాపు వ్యాధి_____ దోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది.
30. బోదకాలు క్రిముల డింబకాల పేరు _____.
31. శోషరస నాళాలు, శోషరస గ్రంధుల వాపు వల్ల వచ్చే వ్యాధి _____.
32. బోదకాలు కలిగించే నెమటోడ్ క్రిముల పేర్లు _____, _____.
33. మలేరియా అంటే _____.
34. మలేరియా పరాన్న జీవిని కనిపెట్టింది _____.
35. దోమలు మలేరియాను వ్యాప్తి చేస్తాయని నిరూపించింది _____.
36. మలేరియా పరాన్న జీవి జీవిత చరిత్రలో ప్రాథమిక అతిథేయి _____.
37. మలేరియా పరాన్నజీవి జీవిత చరిత్రలో మానవునిలో గడిపే దశ పేరు _____ చక్రం.
38. మలేరియా పరాన్న జీవి జీవిత చరిత్రలో ద్వితీయ లేదా మాధ్యమిక అతిథేయి _____.
39. దోమ మానవుడిని కుట్టినపుడు _____ లో ఉండే స్పోరోజాయిట్‌లు మానవ శరీరంలోకి ప్రవేశిస్తాయి.
40. మీరో జాయిట్‌లు_____పగిలి విడుదలవుతాయి.
41. గామిటోసైట్‌లు _____ దశ నుంచి అభివృద్ధి చెందుతాయి.
42. చలి, తలనొప్పి, చెమట స్థితులు _____వ్యాధిలో గమనిస్తాం.
43. మలేరియా పరాన్న జీవి నుంచి రక్షణ పొందడానికి మంచి మార్గం _____ ను ఉపయోగించడం.
44. మలేరియా పరాన్న జీవిలో స్పోరోజాయిట్‌లు _____ నుంచి ఏర్పడతాయి.
45. బోదకాలు చికిత్సకు_____మందుగా వాడతారు.
46. మలేరియా జ్వరానికి చికిత్స ఔషధం _____
47. మూత్రంలో ఉండే పచ్చని రంగు _____ వర్ణం వల్ల కలుగుతుంది.

జవాబులు

1. క్రమబద్ధ వ్యాయామం; 2.వ్యాధి; 3. వ్యాధి సంక్ర మణం; 4. వాహక; 5. ఎలుకలు; 6. కోతులు; 7. మాన వులు; 8. దోమలు; 9. పొదిగే కాలం; 10. ధనుర్వాతం; 11. సూక్ష్మ బిందువుల ద్వారా; 12. ప్రత్యక్షంగా శరీర తాకిడి; 13. 20 నుంచి 30 సంవత్సరాలు; 14. లాలాజల సూక్ష్మ బిందువులలోని వైరస్; 15. వాహకం; 16. పొదిగే కాలం; 17. వ్యాధి వ్యక్తమయ్యే; 18. నియంత్రణ, నిరోధానికి; 19. మ్యాడ్-కౌ; 20. కామెర్ల; 21. హిపాటో టాక్సిన్; 22. మిక్సోవైరస్ పరోటైడిస్; 23. పెరోటిడ్; 24. తట్టు/ అమ్మవారు; 25. రుబెల్లా; 26. అబుబకర్; 27. ఆర్బోవైరస్; 28. దోమలు; 29. క్యూలెక్స్; 30. మైక్రోఫైలేరియా; 31. బోద రోగం; 32. ఉకరేరియా బాంక్రాఫ్టి, ఉకరేరియా మలయ్; 33. చెడు గాలి; 34. చార్లెస్ లావిరన్; 35. సర్ రోనాల్డ్ రాస్; 36. ఆడ ఎనాఫిలస్ దోమ; 37. అలైంగిక; 38. మానవుడు;

39. లాలాజలం; 40. కాలేయపు కణం; 41. ఎరిత్రోసైటిక్; 42. మలేరియా; 43. దోమ తెరలు; 44. సంయుక్త బీజం; 45. డై ఇథైల్ కార్బమజైన్ 46. క్వినైన్; 47. బిలిరుబిన్